

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



మంగళవారం 24 డిసెంబర్ 2024 4 పేజీలు

### ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను

## సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు తదితర సమస్యలపై జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను ఆయా శాఖాధికారులు సాధ్యా సాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రోజు (84) అర్జీలు ప్రజావాణిలో రావడం జరిగాయని తెలిపారు. అర్జీ దారు దరఖాస్తు పై తీసుకున్న చర్యల గురించి దరఖాస్తు దారునికి తెలియపరచాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులను వేగవంతం చేయాలని, ఎంపీడీఓ లు సూపర్ చెక్ చేయాలని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ ప్రాంతంలో సర్వే (మిగతా 2లో)



### అంగరంగ వైభవంగా మల్లన్న దేవుని

## కళ్యాణ మహోత్సవం

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో దేవునిపల్లిలో విడిసి ఆధ్వర్యంలో మల్లన్న ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం రోజు తెల్ల వారుజామున అగ్నిగుండాలని శాశ్వ తంగా ఏర్పాటు చేసిన అనంతరం పురోహితులు దండకం మధ్య గుడిమెట్ స్వామీజీ ఆజ్ఞ మేరకు భక్తులు అగ్నిగుండంలోంచి నడిచి తమ మొక్కులు (మిగతా 2లో)





## సమగ్రలో సకలం బంద్

### - ఆగిపోయిన మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపులు

### - నిలిచిన బియ్యం సరఫరా

**సూర్య- బిక్కనూర్**

గత 14 రోజులుగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్నటువంటి డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు ఎమ్మార్సీ సిబ్బంది సమ్మె ప్రభావం వలన పీఎం పోషణ్ మరియు ట్రెజరీకి సంబంధించిన మధ్యాహ్న భోజన బిల్లులు అన్ని మండలాల్లో నిలిచిపోయాయి. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే వంట కార్మికుల యొక్క బిల్లులను ప్రతినెల బ్యాంకులకు పంపించాలి. ఈ బిల్లులను మండల విద్యాధికారి కార్యాలయాల్లో పనిచేసే డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్ లైన్ చేసి ట్రెజరీకి పంపిస్తారు. ప్రతి మండలంలో దాదాపుగా 50 నుండి 150 వరకు వంట కార్మికులు ఉంటారు. వీరి అకౌంట్లో బిల్లులు జమ చేయాల్సి ఉంటుంది. ఈ పనుల వలన మండల విద్యాధికారులు ఆయా మండలాల్లో పనులు నిలిచి సతమతమవుతున్నారు. అలాగే మధ్యాహ్న భోజన రైస్ ఇండెంట్ ఆన్‌లైన్ చేసేవారు లేక పాఠశాలలకు బియ్యం సరఫరా (మిగతా 2లో)



### మున్సిపాల్ అధికారులతో

## అర్బన్ ఎమ్మెల్యే సమీక్షా

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

మున్సిపల్ శాఖ కార్యాలయంలో కమీషనర్ ఛాంబర్ లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ అధికారులతో సమీక్షా నిర్వహించడం జరిగింది. నగరంలో అహ్మద్ బజారు లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భారీ వ్యయంతో నిర్మించి నిరూప యోగంగా మారిందని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని అన్నారు, నెల రోజుల సమయంలో ఇంటిగ్రేటెడ్ (మిగతా 2లో)



### నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో

## నవోదయాల ఏర్పాటుకు స్థలాలు అందజేయండి

- ఆర్‌ఓబి నిర్మాణాల పెండింగ్ బిల్లులు మంజూరు చేయండి
- జక్రాన్ పల్లి ఎయిర్పోర్ట్ ఓఎల్ఎస్ సర్వే చేసి కేంద్రానికి నివేదించండి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన ఎంపీ అర్వింద్
- సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

2లో

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**



# అంగరంగ వైభవంగా మల్లన్న దేవుని కళ్యాణ మహోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

చెల్లించుకున్నారు. అనంతరం పురోహితులు మల్లికార్జున స్వామి ఆలయంలో అఖండ దీపారాధన,గణపతి పూజ, గౌరీ పూజ స్వస్తి పీ పుణ్యాహవాచనం చేశారు. అంగరంగ వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి గొల్ల కేతాలమ్మ మేడాలమ్మ ల కళ్యాణ మహోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో వీడిసి అధ్యక్షులు గూడెల్లి గంగారం, మున్సిపల్ వైస్ చైర్మన్ ఉరుదొండ వనిత రవి, పోలీస్ కృష్ణాజి రావు, కామారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్, మాజీ సర్పంచ్ నిట్టు వెంకట్రావు, సలహాదారులు కుసుమ సిద్దరాములువీడీసీ ఉపాధ్యక్షులు వంగ రాహుల్ కుమార్, నిట్టు లింగారావు, ప్రధాన కార్యదర్శి ద్యావరి నవీన్ కుమార్, కోశాధికారి నాగళ్ళస్వామి( ధోని), మీసాల నవీను, చాకలి రమేష్, నీలం రాజలింగం, బోడ్డొల్ల రాజేందర్ మీసాల శ్రీను, నందివర్ధన్, గంగాధర్ భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో నవోదయాల ఏర్పాటుకు స్థలాలు అందజేయండి

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

ఇటీవల కేంద్ర కేబినెట్ జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లో నవోదయల ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆదివారం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ తో కలిసి ఈ రెండు జిల్లాల్లో నవోదయల ఏర్పాటుకు ఒక్కోచోట సుమారు 20 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా రెండు జిల్లాల్లో పలు ప్రతిపాదిత స్థలాలను ఎంపీ, సీఎంకు వివరించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులను ఎంపీ అర్వింద్ వివరిస్తూ, మాధవ్ నగర్ ఆర్ఓబి 50-50 పద్ధతిలో మంజూరు చేయబడిందని, అడివి మామిడిపల్లి ఆర్ఓబి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైనప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను మళ్లించిందన్నారు. కాంట్రాక్టర్లు సకాలంలో బిల్లులు అందక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, దీనివల్ల పనుల్లో కొంత జాప్యం జరుగుతుందన్నారు. ఇవేగాకుండా ఇతర ఆర్వోబీల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉందని, కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేసి , పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలని కోరారు.జిల్లాలో ప్రతిపాదిత జక్రాన్ పల్లి ఎయిర్పోర్ట్ పనులకు సంబంధించి ఓఎల్ఎస్ సర్వే ని రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేసి కేంద్రానికి నివేదించాలని కోరారు. మరోవైపు జగిత్యాల పట్టణంలో కేంద్రీయ విద్యాలయం సైతం మంజూరయ్యే దశలో ఉందని, దీనికి కూడా స్థల అన్వేషణ చేయాలని సీఎంని కోరారు. జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ఎంపీ అర్వింద్ తో కలిసి జగిత్యాల పట్టణానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాల పై ముఖ్యమంత్రితో చర్చించారు. తమ విజ్ఞప్తుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించారని ఎంపీ అర్వింద్ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## మున్సిపల్ అధికారులతో అర్బన్ ఎమ్మెల్యే సమీక్షా

(మొదటి పేజీ తరువాయి)

మార్కెట్ ను ప్రారంభించి ప్రజా ఉపయోగంలోకి తీసుకురావాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించడం జరిగింది.నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ఫుట్ పాత్ కబ్జాలు, అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని వాటికీ తక్షణమే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించినట్లు తెలియజేసారు నగరం స్వచ్ భారత్ దిశగా క్లీన్ సిటీ చేసే బాధ్యత అందరు తీసుకోవాలని నిజామాబాదు కార్పొరేషన్ ను రాష్ట్రంలో ఆదర్శంగా నిలబెట్టాలని అధికారులు బాధ్యతయుతంగా పని చేయాలన్నారు. కార్పొరేటర్ల పదవి కాలం ముగుస్తుండటంతో కౌన్సిల్ సమావేశాలు త్వరలో నిర్వహించి డివిజన్ వారిగా ఉన్న రోడ్స్, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తగిన నిధులు మంజూరు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ కమీషనర్ రాజేందర్,అసిస్టెంట్ కమీషనర్ శంకర్, మురళి మనోహార్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రలో సకలం బంద్

(మొదటి పేజీ తరువాయి)

నిలిచిపోనుంది.ప్రతిరోజు నిర్వహించే ఆన్లైన్ సేవలు అన్ని నిలిచిపోయాయి. మరోవైపు కేజీబీవీలు, భవిత సెంటర్లు, పాఠశాలల్లో భోధన లేక విద్యార్థులు సతమతమవుతున్నారు. త్వరలో ప్రభుత్వం స్పందించి వీరి సమస్యలను తీర్చి విద్యాశాఖలో స్తంభించిన పనులన్నీ పరిష్కరించాలని కోరుతున్నారు.

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా ప్రధాన కార్యదర్శి**



సమగ్ర శిక్షా ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు పిసిసి హోదాలో మా ప్రభుత్వం వస్తే 100 రోజులలో సమగ్ర శిక్షా ఉద్యోగులకు రెగ్యులర్ చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది. సమగ్ర శిక్ష ఉద్యోగుల్ని విద్యాశాఖలో విలీనం చేస్తూ రెగ్యులర్ చేసే వరకు సమ్మె చేస్తాం

## సమస్య పరిష్కరించేంత వరకు సమ్మె విరమించడం

**- గంగాప్రసాద్ డేటా ఎంట్రీ జిల్లా ఆపరేటర్ ల సంఘ ప్రధాన కార్యదర్శి**



సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మెను కొనసాగిస్తామని గత 18 సంవత్సరాలుగా విద్యాశాఖలో కీలకంగా పనిచేసే మమ్మల్ని ప్రభుత్వం విస్మరించడం తగదని,మాకు వెంటనే పే స్కేల్ అమలుచేయాలి

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

పనులు మందకొడిగా సాగుతున్నాయని, సర్వే ను వేగవంతం చేయాలని, దోమకొండ మండలంలో కూడా సర్వే వేగంగా నిర్వహించాలని అన్నారు . క్షేత్ర స్థాయిలో సర్వేయర్స్ విధులు నిర్వహించాలని అన్నారు. అనంతరం జిల్లా పరిశ్రమల %ఎ%శాఖ ద్వారా జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ లో కలెక్టర్ మాట్లాడుతూ, టీ ప్రైడ్ క్రింద షెడ్యూల్ కులాల నలుగురికీ రు. 11,99,333/- లు, ఏడుగురు షెడ్యూల్ తెగల వారికి రూ. 21,58,351/- లు , ఒక ఫిజికల్లి హండీక్యాప్డ్ నకు రు. 3,31,211/- లు పెట్టుబడి రాయితీ మంజూరుకు ఆమోదించనైనది తెలిపారు. ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రుణాల రికవరీలో జాప్యం చేయకూడదు..డీపీఎం

**సూర్య రాజంపేట**



మహిళా సమాఖ్య సభ్యుల రుణాల రికవరీలు జాప్యం చేయకూడదని ఐకేపీ డీపీఎం సుధాకర్అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఐకేపీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఆయ న మాట్లాడుతూ.. మహిళా సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని, సంఘాలలో లేని మహిళలను చేర్పించి రుణాలు అందించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య అధ్యక్షురాలు సుతారి లక్ష్మి ఉన్నారు.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

**- అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్**

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లు వెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమానికి 149 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో దోమకొండ యువతి మృతి

**సూర్య కామారెడ్డి**



హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో దోమకొండ మండలానికి చెందిన శ్రావణి మృతి చెందింది. హైదరాబాద్లో బీటెక్ చదువుతున్న శ్రావణి ఆదివారం నిజాంసాగర్ నవోదయ పాఠశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరైంది. అనంతరం మిత్రులతో కలిసి బస్సులో హైదరాబాద్ వెళ్లారు. అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రావణి మృతి చెందినట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. విషయం తెలిసిన దోమకొండ కుటుంబ సభ్యులు కన్నీరు అయ్యారు శ్రావణి మృతి చెందిన సంఘటన మండలంలో విషాదఛాయలు కల్లుకున్నాయి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు శవాన్ని గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు.

## విద్యుత్ షాక్ తగిలి ఒకరు మృతి

**సూర్య మోర్తాడ్**



వ్యవసాయ తోటలో గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పై కెక్కి ఫ్యూజ్ పెడుతుం డగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి సురేష్ అనే వ్యక్తి మృతి చెంది నట్లు మోర్తాడ్ ఎస్సై బి విక్రమ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండలం పరిధి దొంకల్ గ్రామానికి చెందిన ఒళ్లెం సురేష్ తన సొంత తోటలో తన భార్యతో కలిసి తోట పనులు చేసుకుంటున్నాడు. ఆదివారం సుమారు ఒంటి గంట సమయంలో ఇదే గ్రామానికి చెందిన తీగల పెద్ద మల్లేష్ వచ్చి ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫ్యూజ్ పోయిందని సహాయం కోసం సురేష్ ని కోరాడు. అయితే సురేష్ ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లి ఫ్యూజ్ పెట్టే ప్రయత్నం చేశాడు. ఇంతలో అనుకోకుండా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి కింద పడ్డాడు. అక్కడే ఉన్న సురేష్ భార్య ఒళ్లెం రాజమణి భర్త సురేష్ వద్దకు వెళ్లి చూసేసరికి అప్పటికే సురేష్ ప్రాణం పోయింది. ఈ సంఘటనతో దొంకల్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. అక్కడికక్కడే మృతి చెందిన భర్తను చూసి భార్య ఏడవడం తప్ప ఏమి చేయలేని పరిస్థితిలో ఉండిపోయింది. జరిగిన సంఘటన పూర్తి వివరాలతో పోలీస్ స్టేషన్ లో మృతుని భార్య రాజమణి ఫిర్యాదు చేసింది. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## రైలు కిందపడి గుర్తు తెలియని మహిళా మృతి

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా రైల్వే స్టేషన్ పరిధిలో ఒక గుర్తు తెలియని మహిళ వయసు :35-40 సంవత్సరాలు ఉంటుందని km:507/3-4 వద్ద కామారెడ్డి - ఉప్పలవాయి రైల్వే స్టేషన్ మధ్యలో రైలు బండి క్రింద పడి మరణించినది. మృతిరాలి వద్ద ఏలాంటి ఆచూకీ లభించలేదు. మృతిరాలు లేత ఆకు పచ్చ కలర్ చీర అందులో పింకు కలర్ డిసైన్ కలదు మరియు పోక కలర్ జాకెట్ కలదు. కాళ్లకు మట్టెలు కలవు. మేడలో దారాముతో పుస్తెలా తాడు కలదు కావున ఎవరికైనా సమాచారం తెలిసినచో si nzb cell 8712658591 గారికి సమాచార అందించగలరని కామారెడ్డి ఎస్ఐ తావు నాయక ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని శెట్పల్లి వాసి మృతి

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని శెట్పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి సిద్దయ్య 56 అనే వ్యక్తి ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.వారు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి బతుకుదెరువు కోసం హైదరాబాద్ లోనే సూరారం మండలం కుత్బుల్లాపూర్ ప్రాంతంలో కూలి పని చేసుకుంటూ కుటుంబంతో సహా అక్కడే ఉంటున్నాడు ఈనెల 20 వ తేదీ గండి మైసమ్మ సిగ్నల్ ఇండియన్ పెట్రోల్ పంప్ ప్రాంతంలో సిద్దయ్య రోడ్డు దాటుతుండగా టిఎస్ఆర్టీసీ బస్సు మెదక్ డిపో బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే అతను మృతి చెందాడన్నారు.ప్రభుత్వం మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# శాంతికి..సంతోషానికి నిదర్శనమే క్రిస్మస్ పండుగ

**సూర్య, భీమ్‌గల్**



శాంతికి,సంతోషానికి నిదర్శనమే క్రిస్మస్ పండగ అని రాష్ట్ర సహకార సంఘల చైర్మన్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు.భీమ్‌గల్ మండల కేంద్రంలోని ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్యర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్టమస్ అంటే ఏసు ప్రభువు ఈ లోకానికి వచ్చిన రోజు అని అన్నారు.25 వ తేదీన జరిగే క్రిస్టమస్ వేడుకను ప్రతి క్రిస్టియన్ సోదరుడు ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని మత సమరస్యం తో ఉండే విధంగా చేస్తున్నారని దానికి కొంత మంది తూట్లు పొడలాని చూస్తున్నారన్నారు. దేశంలో మత సామరస్యాన్ని ఎవరు విడగొట్టలేరని,దేశం 75 సంవత్సరాలకు పైగా కలిసి వుంది అని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని ఆర్థికంగా బలపరుస్తూ ఇచ్చిన హామీలను నేరవేరుస్తున్నారు. రేవంత్ రెడ్డి కి ఏసు ప్రభువు అండగా ఉండాలని కోరుకుంటున్నాను.రాష్ట్రంలో ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం అందించామని,పేద కుటుంబాలకు 200 వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు.గతంలో 2014 ముందు పావుల వడ్డీకే మహిళా సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణాలు ఇచ్చింది అని,1800 కోట్ల రుణాలు మహిళా సంగలకు అందించే విధంగా యంత్రాంగం ముందుకు వెళ్తుంది.దీనికి పూర్తిగా వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు.జనవరిలో ఇళ్లులేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే విధంగా ఆలోచనాతో ముందుకు వెళుందన్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డి.ఆర్.డి.ఏ అధికారి,మండల తహసీల్దార్ షబ్బీర్,బాల్కొండ నియోజకవర్గ చర్చ ఫాదర్ లు,వేల్పూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి,కమ్మర్పల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సయ్య, వేల్పూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి వెంకటేష్ గౌడ్, స్వామి,ముపకల్ ముత్యం రెడ్డి,నాగేంద్ర బాబు,గంగా ప్రసాద్,చరణ్ గౌడ్, వాకా మహేష్,అత్మరం, భూమరెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

# బాధిత కుటుంబానికి బాసట – మానాల మోహన్ రెడ్డి

**సూర్య, భీమ్‌గల్**



హైదరాబాద్ లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మరణించిన రేవతి కుటుంబానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసటగా నిలిచారని రాష్ట్ర సహకార సంఘం చైర్మన్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు.భీమ్‌గల్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవత్వంతో మరొకసారి ఇలాంటివి జరగద్దు అనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ గా స్పందిస్తే రేవంత్ రెడ్డి మానవత ఆలోచనలను ప్రతిపక్షాలు తప్పుగా చిత్రీకరిస్తున్నాయని, ఇది వారికి సరైనది కాదు అని అన్నారు. అల్లు అర్జున్ అనే వ్యక్తి రెండు మూడు సినిమాలు విజయవంతం కావడంతో పెద్ద హీరో అని ఆలోచనతో పోలీసులు సంధ్య థియేటర్ వద్ద రద్దీ ఎక్కువగా ఉందని రావద్దని చెప్పినా కూడా పట్టించుకోకుండా రూఫ్ టాప్ కారులో అందరికీ అభివాదం చేస్తూ రావడంతో జరిగిన తొక్కేసలాటలో రేవతి అనే మహిళా మరణించడం జరిగిందని, వారి కుమారుడు హాస్పిటల్లో చేరడం జరిగిందని, ఈ సంఘటనకు ముమ్మాటికి కారణం అల్లు అర్జున్ మాత్రమే అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ఒక సామాన్య కుటుంబానికి అన్యాయం జరిగితే దానిపై స్పందించని సినీ ప్రముఖులు గాని ప్రతిపక్ష రాజకీయ నాయకులు గానీ కేవలం హీరో అని ఆలోచనతో అల్లు అర్జున్ కే మద్దతు తెలుపుతున్నారని,మానవతా దృక్పథంతో ఈ సంఘటనపై రేవంత్ రెడ్డి స్పందిస్తున్నారు అని మరొకసారి తప్పుడు మాటలు మాట్లాడితే ఉరుకునేది లేదని ప్రతిపక్షాలకు మానాల మోహన్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి,బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యంరెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి ,ముక్కాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసయ్య, బాల్కొండ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు నాగేంద్రబాబు, బాల్కొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చరణ్ గౌడ్, మండల యూత్ ప్రెసిడెంట్ అవినాష్,మాజీ ఎంపీపీ కన్నె సురేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగా ప్రసాద్,గోపాల్ నాయక్, కల్పన,గంగమని,వక మహేష్,అశోక్,శివ, కలీం, జూబెర్,లింబాద్రి,సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు .

# రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

**సూర్య రెంజిల్**




మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలోని విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోట్లకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఫిరోజ్ హైదర్ తెలిపారు. సోమవారం పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థినిలు ఇటీవల నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడంతో వారికి అభినందనలు తెలిపారు. జూనియర్ కళాశాలకు చెందిన వైష్ణవి నెట్ బాల్ లో ఎంపిక కావడం జరిగిందని, పదవ తరగతి విద్యార్థిని మాలతి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక రావడం జరిగిందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు గుర్తింపు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రవీణ్, ఉపాధ్యాయ బృందం పురుషోత్తం, గంగాధర్, శంకర్, ప్రవీణ్, ప్రతాప్, రాజేందర్, సల్లావుద్దీన్, రాధా, స్వప్న, జబీరియా, ఇంతియాజ్, సౌమ్య, శాంతి, కృష్ణ, భానుచందర్, కల్పన ఉపాధ్యాయ బృంద ఉన్నారు.

# ఆశ వర్కర్ల పోస్టులను భర్తీ చేయాలని పిర్యాదు

**సూర్య మాక్లూర్**

ఖాళీగా ఉన్న ఆశ వర్కర్ల పోస్టులను భర్తీ చేయాలని సోమవారం ప్రజావాణిలో పిర్యాదు చేశారు.మండలంలోని ఓడ్యాట్ పల్లి గ్రామంలో ఖాళీగా ఉన్న రెండు ఆశ వర్కర్ల పోస్టులను భర్తీ చేయాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కు పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డు గంగాధర్,సురేశ్,శివరాజ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**సూర్య జుక్కల్**



గ్రామీణ ప్రాంత ప్రజలు అత్యవసర సమయంలో అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# సీఎం కప్ జిల్లా బేస్ బాల్ మహిళల జట్టును అభినందించిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**



ఈనెల 18 నుండి 21 వరకు గచ్చిబౌలి స్టేడియం హైదరాబాదులో జరిగిన సీఎం కప్-2024 జిల్లా బేస్ బాల్ జట్టు ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా జిల్లా జట్టును జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైస్ ఓ ముత్తన్న, జిల్లా బేస్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ కుమార్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, సంయుక్త కార్యదర్శి మర్కంటి సుజాత, సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి ప్రిన్సిపల్ పి నళిని, సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల జిల్లా స్పోర్ట్ కోఆర్డినేటర్ నీరజ రెడ్డి, జిల్లా కోచ్ లు మౌనిక, హెచ్ అనికేత్ శ్రీలత ,అంజలి పాల్గొన్నారు

# కబడ్డీ క్యాంప్‌కు విరాళం

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**




జనగామలో ఈనెల 27 నుండి 30 తేదీలలో 50వ జూనియర్ అండర్ 20 ఇయర్స్ బాలుర ఇంటర్ డిస్టిక్ కబడ్డీ ఛాంపియన్ జరిగే టవర్నమెంట్ కు నిజాంబాద్ జిల్లా కబడ్డీ జట్టు కోచింగ్ క్యాంప్ ముప్కల్ లో గల భూదేవ్ ఇండోర్ స్టేడియం లో జరుగుతున్న సందర్భంలో ఎన్ ఆర్ ఐ ఏలేటి సంతోష్ కుమార్ రెడ్డి ఈరోజు అమెరికా బయలుదేరే ముందు కబడ్డీ కోచింగ్ క్యాంప్ ను సందర్శించడం జరిగినది. ఈ యొక్క కోచింగ్ క్యాంప్ కు నిర్వాహనకు తన యొక్క పదివేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తూ క్రీడాకారులతో ఇష్టగోష్టిగా మాట్లాడుతూ కబడ్డీ ఆట అంటే నాకు ఎంతో ఇష్టమని కబడ్డీ గురించి భవిష్యత్తులో కూడా అమెరికాలో ఉన్న నా యొక్క మద్దతు ఉంటుందని మీరు కష్టపడి ఆటను డెవలప్ చేసుకుని జాతీయ క్రీడాకారులుగా తయారు కావాలని కోరడం జరిగినది. మరొక్క దాత ఏలేటి గంగారెడ్డి 10000 రూపాయలను కూడా నిజాంబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ కె గంగాధర్ రెడ్డి కి నగదు రూపంగా అందించారు. ఈ సందర్భంలో దాత ఎన్ ఆర్.ఐ ఏలేటి సంతోష్ కుమార్ రెడ్డి ని కే గంగాధర్ రెడ్డి, అరుగు మీది వెంకటేష్, బుసపురం వాస్తవ్యులు బి సునీల్, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు ముసుకు శ్రీనివాస్, సునీల్ రమేష్ నిజామాబాద్ జిల్లా కబడి అసోసియేషన్ సభ్యులు మరియు ముప్కల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**సూర్య మాక్లూర్**



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు .మండలంలోని కొత్తపల్లి గ్రామానికీ చెందిన వ్యక్తి ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కీ దరఖాస్తు చేసుకోగా 95 వేల రూపాయలు మంజూరు అవ్వడం జరిగింది.లబ్ధిదారుడు ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,కాంగ్రెస్ నాయకులు భరత్,శ్రీనివాస్, విఠల్,రాంబాబు,పోశెట్టి,బాబీ,తదితరులు పాల్గొన్నారు.

# డిసిపిని కలిసిన ఒలింపిక్ సంఘ సభ్యులు

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**



ముబారక్ నగర్ శివారులోని 106 సర్వే నంబరులో రూ. 20లక్షల వ్యయంతో నిర్మించిన ఒలంపిక్ భవన పునాదులను, పిల్లర్లను కొందరు భూకబ్జాదారులు ధ్వంసం చేస్తూ, సంబంధిత భూమిని అక్రమంగా ఆక్రమించుకుంటున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తూ, భూకబ్జాదారులపై పిర్యాదు చేయూ విషయమై... తమరితో మనవి చేయునది ఏమనగా జిల్లాలో మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 2009 - 10 సంవత్సరంలో ఖలీల్ వాడి గ్రౌండ్ తీసుకొని అక్కడ మెడికల్ కాలేజీ నిర్మాణం చేశారు. ఒలంపిక్ అసోసియేషన్ మరియు క్రీడాకారుల వినతులు, పోరాటం మేరకు నిజామాబాద్ మండలం ముబారక్ నగర్ శివారులోగల 106 సర్వే నంబరులో జిల్లా క్రీడా మైదానం నిర్మిస్తామని హామీ ఇచ్చి, అక్కడ మైదానం కోసం 7.35 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. అలాగే ఒలంపిక్ అసోసియేషన్ భవన నిర్మాణం కోసం 800గజాల స్థలాన్ని కేటాయించారు. ఒలంపిక్ భవన నిర్మాణానికి కేటాయించిన 800గజాల స్థలాన్ని చదును చేసి సుమారు రూ.20లక్షల వ్యయంతో మేము పునాదులు, పిల్లర్లు అప్పట్లోనే నిర్మించడం జరిగింది. అయితే కొందరు భూకబ్జాదారులు అప్పట్లో ఈ నిర్మాణాన్ని కూల్చే ప్రయత్నం చేశారు. మేము అడ్డుకొని వారిపై కేసు నమోదు చేయించడం జరిగింది. మళ్ళీ ఈ నెల 21న (21-12-2024)కొందరుభూకబ్జాదారులు మా ఒలంపిక్ అసోసియేషన్ భవనానికి చెందిన పునాదులు, పిల్లర్లుకూల్చేస్తున్నారని మా దృష్టికి వచ్చింది. వెళ్లి చూడగా మా భవన నిర్మాణ పిల్లర్లు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్టు నిర్ధారణ అయింది. కావున ఈ కబ్జా విషయమై సమగ్ర విచారణ చేసి, భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని తమరితో విన్నావిస్తున్నాము. జిల్లా స్పోర్ట్స్ అథారిటీకి చెందిన ప్రభుత్వ క్రీడా స్థలాన్ని కాపాడాలని కోరుతున్నాము. తమరి దయతో ఇప్పటికే జిల్లా క్రీడా మైదానం చుట్టూ కంచె వేసుకున్నామని గుర్తు చేస్తూ, తమరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాము. మా ఒలంపిక్ భవన నిర్మాణానికి కేటాయించిన 800 గజాల స్థలాన్ని సైతం భూకబ్జాదారుల నుంచి కాపాడి, మాకు న్యాయం చేయాలని కోరుతున్నాము.డి సి పి ని కలిసిన వారిలో ఒలింపిక్ జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, ఉపాధ్యక్షులు గాధరి సంజీవ్ రెడ్డి కలిసారు.

## పంట పొలాలకు దారి కోసం రైతుల ఆందోళన

**సూర్య రాజంపేట**



తమ పంట పొలాలకు దారి లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని సంబంధిత వెంచర్ నిర్వాహకులు దారి ఇవ్వగలరని కోరుతూ రైతులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదుతో పాటు కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని పెట్టారు. గతంలో ఉన్నటువంటి పాత దారినే కొనసాగించే విధంగా చూడాలని అధికారులకు విన్నవించారు . దీంతో వెంటనే సంబంధిత రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రాంతానికి చేరుకొని ప్రాథమిక విచారణ చేపట్టారు. సంబంధింత వెంచర్ నిర్వాహకులకు పంచాయతీ అనుమతులు లేవని అన్నారు. పూర్తి విచారణ అనంతరం ఉన్నతాధికారులకు నివేదిక పంపి తదుపరి చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు నిరసనను నిర్మించారు అనంతరం పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్ కు సైతం వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

## అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలి

**సూర్య బిక్కనూర్**



మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని, సమాచార హక్కు చట్ట జిల్లా ప్రతినిధి రవీందర్ సోమ ఎవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో లబ్ధిదారులతో కలిసి కోరారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి పది సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు లబ్ధిదారులకు కేటాయించకపోవడం వల్ల శిథిలావస్థకు చేరుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు పాల్గొన్నారు

## నేడు ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కామారెడ్డికి రాక

**సూర్య కామారెడ్డి**



కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ జిల్లాలపట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మంగళవారం రోజునకామారెడ్డిలో పర్యటించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏడు గంటలకు వాకర్స్ తో ముఖాముఖి అనంతరం ప్రెస్ మీట్ ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలతో ముఖాముఖి సమావేశం తదనంతరం సభ్యులతో వ్యక్తిగత సమావేశం అనంతరం కామారెడ్డి పట్టణం పుర ప్రముఖుల తొ సమావేశాలు నిర్వహించబడతాయి. కాబట్టి అభిమానులు తదితరులు హాజరుకావాలని ఈ సందర్భంగా కోరారు.

## ఆటో ఢీ కొని ఒకరి మృతి

**సూర్య మాక్లూర్**

ఆటో ఢీ కొని ఒకరు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.మాక్లూర్ ఎస్ఐ కథనం ప్రకారం మాదాపూర్ గ్రామానికీ చెందిన యాదగిరి (59) రోడ్డు దాటుతుండగా అతి వేగంగా వెళ్తున్న ఆటో ఢీ కొనడంతో అక్కడికక్కడే మరణించాడు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## రవాణా శాఖ అధికారుల విస్తృత తనిఖీలు
## సరియైన ధ్రువపత్రాలు లేని వాహనాలు సీజ్

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణంలో సోమవారం రోజున స్థానిక నరసన్న పల్లి రవాణా శాఖ కార్యాలయం ముందు నుండి వెళ్లే వాహనాలనునూతనంగా విధులు నిర్వహిస్తున్న రవాణా శాఖ అధికా రులు ఎ ఎం వి ఐ లు విస్తృత తనిఖీలు నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలకుసరైన ధ్రువ పత్రాలు లేని పలు వాహ నాలను సీజ్ చేశారు. మరికొన్ని వాహనాలనుసరియైన ధ్రువ పత్రాలు ఉంచుకొని ప్రయాణించాలని తెలిపారు. అంతేకాకుండా మరికొన్ని ప్రాంతా ల్లో కూడా తనిఖీలు చేపడతామని వారు తెలిపారు. వాహన దారులుఅన్ని ధ్రువ పత్రాలు దగ్గర ఉంచుకోవాలని వారు తెలిపారు. ప్రత్యేకంగా పాఠశా లలకు సంబంధించినబస్ లలో తగిన జాగ్రత్తలతో వాహనానికి సంబంధిం చిన ధ్రువపత్రాలతో నడిపించాలన్నారు.ఈ తనిఖీ లలో ఏ ఎం వి ఐ లు సిహెచ్ కృష్ణ తేజ, ఎం శంకర్ నాయక్, ఎండి హర్షద్ అలీ ఇతర సిబ్బందితొ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలను సన్మానించి విద్యార్థులు

**సూర్య-నవీపేట్**



జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు పంట పొలాలకు వెళ్లి నాట్లు వేస్తున్న రైతు కూలీలకు , రైతులకు శాలువా కప్పి పుష్పాలు ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు నారు ను మోసి నాట్లు వేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ పద్ధతులు, నారు మడి, నాట్లు, ఎరువులు, కలుపు, కోతలు, వరి లో రకాలు, సాగుబడి, రైతుల సాగు కష్టాలు, తదితర వ్యవసాయ సంబంధ విషయాలు స్థానిక రైతులు మోహ్రా సాయిరెడ్డి, కోట్ రెడ్డి, సతీష్ లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిరెడ్డి, గణేష్,సుధారాణి, లక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హాస్టల్ లలో వంట చేసే కాంట్రాక్టర్ల ఛార్జీలు పెంచాలి
## ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ కు ఫిర్యాదు

**సూర్య కామారెడ్డి**



జిల్లాలో గల గురు కుల పాఠశాలలు, హాస్టల్లో,ఆదర్శ పాఠశాలలు,ప్రభుత్వ ఎస్ సి,ఎస్టి, హాస్టల్ల లో క్యాటరింగ్ నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లకు చార్జీలు పెంచాలని సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.గత సంవత్సరం జూలైలో ఏర్పాటుచేసిన మెనూ ప్రకారమే చార్జీలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మెనూ ఛార్జీలు పెంచకపో వడంతో క్యాటరింగ్ పనులు చేస్తున్న వారిపై విపరీతమైన భారం పడుతుం దని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే పెరిగిన కూరగాయల ధరల ప్రకారం తమకు చార్జీలు చెల్లించడం లేదన్నారు.గత ఏడాది పనులు చేసిన మెనూ ప్రకారమే చార్జీలు చెల్లించడంతో కూరగాయల రేట్లు పెరగడంతో భారం పడుతుందని వారన్నారు. మే స్ చార్జీలు పెంచిన ప్రభుత్వము కాంట్రాక్ట ర్లకు మాత్రం పెంచకపోవడం శోచనీయమన్నారు.దీంతో క్యాటరింగ్ చేసే కాంట్రాక్టర్లు తీవ్ర నష్టం వాటిల్లోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మెస్ చార్జీలు పెంచిన విధంగా కేటరింగ్ చార్జీలు కూడా పెంచాలని వారు జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాటరింగ్ ప్రతినిధులు కృష్ణారెడ్డి విజయ్ కుమార్ ఎస్.కె రషీద్ సాయిలు,గోపాల్, హరి,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మండలం
## మున్నూరు కాపు నూతన కార్యవర్గం ఏర్పాటు

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి మండలం మున్నూరు కాపు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇలా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి మండల నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షునిగా కొమిరెడ్డి పెద్ద నారాయణ ఉపాధ్యక్షుడిగా ఉప్పులకు నవీన్, మామిళ్ల శేఖర్, ప్రధాన కార్యదర్శిగా నీలం వెంకటేష్, సంయుక్త కార్యదర్శిగాము దాం పెంటయ్య, కూర బాలరాజ్,కోశాధికారిగా బత్తుల రవి, మండల మున్నూరు కాపు కోఆర్డినేటర్ గా గడ్డమీది నరేష్, తదితరులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

**సూర్య రెంజల్**



విద్యార్థులకు నాణ్యత మైనటువంటి భోజనాన్ని అందించాలని ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్న సమయంలో ఆయన తనిఖీ చేసి భోజనాన్ని స్వీకరించారు. కిచెన్ షెడ్ లో గల కూరగాయలు ,పప్పు దినుసులు, సరుకులను తనిఖీ చేసి, రికార్డులో నమోదు ప్రక్రియను పరిశీలించారు. నాణ్యత మైన అటువంటి భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని తరగతుల విద్య బోధనతో పాటు భోజనానికి సంబంధించిన విషయాలను విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పాఠశాల ప్రిన్సిపల్ ఫిరోజ్ హైదర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో
## శ్రీనివాస రామానుజచారి జయంతి వేడుకలు

**సూర్య లింగంపేట్**



గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజాచారి జయంతిని పురస్కరించుకొని లింగంపేట్ మండల కేంద్రంలోని జెడ్పిజిహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో గణిత క్విజ్, వ్యాసరచన,రంగోలి,ఉపన్యాసం, పాటల పోటీలు,గణిత నమూనా ప్రదర్శన నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయురాలు శైలజ, సరస్వతి,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీళ్ల కోసం ప్రజావాణిలో పిర్యాదు

**సూర్య పెద్ద కోడప్గల్**



మండల కేంద్రం లోని బేగంపూర్ గ్రామం లోని 4 వా వార్డ్ ప్రజలకు మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదనీ సోమవారం తహసీల్దార్ కార్యాలయం లోని ప్రజావాణి లో పిర్యాదు చేశారు. గతం లో సంబంధిత అధికారులు చెప్పిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తాసిల్దార్‌కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటికైనా ఉన్నతాధికారుల చర్యలు తీసుకొని మిషన్ పై తల్లీలు వచ్చేలా చేయాలని కోరినారు

## రాజంపేటలో ప్రజావాణి

**సూర్య రాజంపేట**

సోమవారం రోజున నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యమైన ఆదేశాలు జారీచేశారు. ఇందిరమ్మ ఇల్లు సర్వేను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.నేటి కార్యక్రమంలో రాజంపేట గ్రామానికి చెందిన రెవెన్యూకు సంబంధించిన ఒక ఫిర్యాదు లభించింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రఘురాం, ఎంఈఓ పూర్ణచందర్ తదితర సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.